A [illegible] 66

Vol. I.
No. 1.

16th February, 1960
(Tuesday)
27th Magha 1881 S. E.

Legislature Library 1973 Hyderabad.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## Official Report

ANDHRA PRADESH LEGISL... 23 NOV 19.. HYDERABAD.

PART II – Proceedings other than Questions and Answers.

CONTENTS

PAGES

Government Bill :

The Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1959. —Discussion not concluded [ 1-16 ]

Note :—*at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[ *Part II – Proceedings other than Questions and Answers* ]

OFFICIAL REPORT

---

*Thirty-fourth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

***Tuesday, the 16th February, 1960.***

The House met at Four of the Clock.

( *Mr. Speaker in the Chair* ).

[ Questions and Answers. ]

(See Part I )

---

## GOVERNMENT BILL

### *The Madras Estates(Abolition and Conversion into Ryotwari (Andhra Pradesh Second Amendment) Bill 1959.*

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మనము **second reading** ను గురించి చర్చలో ఉన్నాము. ఎవరైనా మాట్లాడ దలచుకున్నవారు మాట్లాడిన తరువాత. **clause by clause** తీసుకుంటాము

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా, ఈ బిల్లునుగురించి గత ఎసెంబ్లీ సమావేశములో చర్చించడము జరిగింది. ఆ చర్చ పూర్తి అయ్యేలోగా మేము బిల్లుకు సంబంధించినవి కొన్ని వివరములు అడిగియున్నాము. అవి యింత వరకు మాకు ప్రభుత్వమునుంచి రాలేదు. ఈ దినము ఈ బిల్లులోని విషయములు చూచాను. **Original Act** ప్రకారము **estate owners** కు ప్రతి సంవత్సరము ఏదో ఒక అంచనా ప్రకారము కొంత నష్టపరిహారము యివ్వవలసి ఉన్నది. ఆ అంచనాప్రకారము సగభాగము నష్టపరిహారము **Tribunal** వద్ద **deposit** చేయాలని ఉన్నది. ఇదిగాక **Survey and Settlement** పూర్తి అయితేనే

గాని, Estate owners కు యివ్వవలసిన నష్టపరిహారము ఇంత అని తేల్చ టానికి వీలుకాదు. అది తేలిన తేదీనుంచి నష్టపరిహారము యివ్వడములో 3 వేల నుంచి 5 వేలదాకా యివ్వవలసినవారికి మూడు సంవత్సరములలోగా యివ్వాలని, 5 వేలకుపైన 50 వేల వరకు యివ్వవలసినవారికి అయిదు సంవత్సరములు అని, యాభై వేలకు పైగా ఉన్నవారికి పది సంవత్సరములు అని ఈ విధముగ నష్టపరి హారము బాండ్సు మూలముగ యివ్వాలని ఉన్నది. ఇప్పటికి ఆ Survey and Settlement ఎంతవరకు పూర్తి అయినదో తెలియలేదు వివరములకొరకు ఎదురు చూస్తున్నాము. ప్రభుత్వము పంపలేదు. అవి ప్రస్తేనేగాని యీ బిల్లును ఆమోదించ టానికి వీలుండదని నా అధిక్షేపణం. క్రిందటిసారి బిల్లు ప్యాసుచేసేటప్పుడు ఈ Estates ను గురించి Survey and Settlement పూర్తి చేస్తామని మంత్రిగారు చెప్పారు. Original Act pass అయి, అది అమలులోనికి వచ్చి యిప్పటికి 11 సంవత్సరములు కావచ్చింది. Survey పూర్తిచేయడము ఎంతవరకు జరిగిందో చెప్పలేదు. ఈ నష్టపరిహారము చెల్లించడములో ప్రజలకు, ప్రభుత్వానికి ఉభయు లకుకూడ నష్టదాయకముగ ఉన్నదంటే, ఉజ్జాయింపుగానైనా Estate owners కు యివ్వవలసిఉన్న నష్టపరిహారము తేల్చి, ప్రతి సంవత్సరము యింత basis మీద యిస్తామని నిర్ణయించి, Tribunal వద్ద deposit చేయడము మంచిది. కనీసము చిన్నచిన్న Estate owners కు యివ్వదేలిన సొమ్ముఅయినా basicalగా యింతఅని తేల్చవలెను. అది చాలామటుకు తక్కువగనే ఉంటుంది ఎందుకంటే వారికి ముప్పదిరెట్లు ,మాత్రమే యివ్వవలసి ఉంటుంది. ఆ basis ప్రకారము, అందులో సగమువరకే కట్టాలని ఉన్నప్పుడు అది చాలా తక్కువగనే ఉంటుంది. ఎక్కువగా ఉండదు. కానీ పెద్దపెద్ద జమీందార్లకు వాళ్లకు బేసిక్‌గా వచ్చే నష్ట పరిహారానికి 12 రెట్లు యివ్వవలసి ఉంటుంది. కాబట్టి దానిలో సగము యివ్వాల నంటే ఎక్కువగానే ముట్టుతుంది. ఇప్పటికే 11 ఏండ్లు అయినది. ఈ interim payments అన్నీ మొత్తము నష్టపరిహారములో లెక్కకు రాకుండ, ఆ నష్టపరి హారము తరువాత తేలుతుంది కాబట్టి, ఈలోపల వారి భూములు తీసుకొన్నాము గనుక ఒకరకంగా దక్షిణక్రిందనో, బహుమతుల క్రిందనో, యిస్తూరావడం జరుగుతోంది. ఈ సర్వే సెటిల్‌మెంట్ 1960కికూడ పూర్తికాకుండ ఇంకొక పది ఏండ్లు జరిగితే యీ విధంగా వారికి చాలా మొత్తము యివ్వడం జరుగుతుంది. ఇప్పటికే ప్రతిసంవత్సరం, 16 లక్షలు పైచిలుకు జమీందార్లకు యివ్వడం జరుగు తోంది. చిన్నవారికి యిచ్చినది తక్కువ. చిన్నవారికి యివ్వవలసిన దానిలో 30 వంతులలో సగము యిస్తున్నారు. కాని పెద్దపెద్దవారికి 50 వేలు దాటినవారికి 12 రెట్లు-

అంటే వారికి ప్రతి సంవత్సరం ఎక్కువగానే యివ్వడం జరుగుతోంది. ఆ లెక్క ప్రకారం చూస్తే సుమారు రెండుకోట్ల రూపాయలు వారికి ఉచితంగా యివ్వడం జరిగింది. ఈ రెండుకోట్లు నష్టపరిహారంక్రింద జమలోకి రాదని ఒక క్లాజు ఉన్నది. ఈ పరిస్థితులలో ల్యాండ్ సర్వే సెటిల్‌మెంట్ కోసమని యింకా వాయిదా వేస్తే పెద్దవారి పని చాల బాగానే ఉంటుందిగాని చిన్నవారికి చాల నష్టము జరుగుతుంది. పెద్దవారికి గారెముక్క విరిగి నేతిలోపడిన సామెతగా లాభంగానే ఉంటుంది. ప్రతి సంవత్సరం 16 లక్షలలో 10 లక్షలకు పైగా పెద్దవారికి పోతున్నది. 10 లక్షలు వారికి అదనంగా వస్తూఉంటుంది. పైగా అది బాండ్సు రూపములో యిస్తామంటున్నారు. బాండ్సు యిస్తే, వాటిని వారి యిష్టము వచ్చినట్లు తరువాత అమ్ముకొనవచ్చును. ఈ పరిస్థితులలో సర్వే సెటిల్‌మెంట్ ఇంకా ఎన్ని ఏండ్లు పడుతుంది? ఇంతవరకు ఈ పెద్దపెద్ద జమీందార్లకు ఎంత యివ్వడం జరిగింది? ఇంకా ఎంత యివ్వవలసి ఉంటుంది? చిన్నవారికి ఎంత ఇచ్చారు? ఈ బిల్లువల్ల ప్రభుత్వానికి ఎంత నష్టము వస్తుంది? ఇది పెద్దవారికి ఉపయోగకరమా? చిన్నవారికి ఉపయోగకరమా? ఈ వివరాలు మంత్రిగారు చెప్పాలి. ఈ బిల్లుయొక్క Objects and Reasons లో ఈ విధంగా చెప్పారు. "Representations have been received from the landholders of some of the major estates that the advance compensation already paid to them was meagre and that as it may take a long time for the balance of the final compensation to be paid to them after survey and settlement operations of the estates are over, some additional quantum of compensation may be paid to them immediately. The Government have, therefore, decided that an additional amount equal to the advance compensation already deposited for the estate should now be deposited in the shape of bonds, for payment to any landholder who makes an application for the purpose, such amount being reckoned towards the balance of the final compensation payable to them." దీనినిబట్టి చూస్తే మేజర్ ఎస్టేట్సువారు తమకు యిచ్చినది తక్కువ అంటున్నారు. 16 లక్షలలో 10 లక్షలు వారికే చెల్లిస్తున్నారు. ఇంతవరకు దాదాపు రెండుకోట్లు ఉచితంగా ఎందుకు చెల్లించవలసి వచ్చింది? ఈ వివరాలు లేకపోతే క్లాజులకు సవరణలు యిచ్చుటకుగాని, వోటుచేయుటకుగాని వీలుండదు. కట్టుదిట్టముగా చట్టము చేయుట కుదరదు. ఈ వివరాలన్నీ శాసనసభకు తెలియజేయకుండ ఈ బిల్లును ప్యాస్‌చేయుట శాసనసభా సంప్రదాయానికి విరుద్ధము గనుక మంత్రిగారు ఈ సమా-

చారమునంతా యివ్వవలెనని కోరుచున్నాను. లేనిచో ప్రస్తుతానికి ఈ బిల్లును వాయిదా వేయుట మంచిదని మనవిచేస్తున్నాను.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): అధ్యక్షా, ఈ బిల్లును ఏ '55వ సంవత్సరంలోనో,' 56వ సంవత్సరములోనో తయారుచేసి, సావకాశముతో ఈనాడు ప్రవేశపెట్టినారా అని అనిపిస్తోంది. సర్వే సెటిల్‌మెంట్ చాల ఆలస్యం అవుతుందిగనుక, final compensation నిర్ణయంచేయుట ఆలస్యం అవుతోంది గనుక పెద్ద పెద్ద భూస్వాములకు యిచ్చే quantum of payment చాల తక్కువగా ఉన్నది కనుక ఈ బిల్లును తీసుకురావలసి వచ్చింది అని చెప్పారు. ఆంధ్ర ప్రాంతములో ఉన్న ఎస్టేట్సులో ఎంతవరకు సర్వే పూర్తిఅయినదీ ఆలోచించి ఆ అంకెలు దగ్గరపెట్టుకొనిచూస్తే ఈ రకమైన explanation యిచ్చి యుండేవారుకాదు. నాకు తెలిసినంతవరకు దాదాపు శ్రీకాకుళం, విశాఖజిల్లాలలో తప్ప మిగిలినచోట్ల సర్వే సెటిల్‌మెంట్ పూర్తిఅయినది రైత్వారీ సెటిల్‌మెంట్ ఒక సంవత్సరంలో ప్రకటించడానికి తగిన పరిస్థితిఉన్నది. యిటువంటి పరిస్థితులలో ఈ బిల్లును ఎందుకు తెచ్చారు? లోగడబిల్లు తెచ్చినప్పుడు 5 సంవత్సరములలో పూర్తి అయిపోతుందని ఆనాడు మంత్రివర్గం అనుకొన్నారు. కాని ఇంకా ఏ పది సంవత్సరములకు పూర్తి అవుతుందో, 15 సంవత్సరములకుపూర్తి అవుతుందో చెప్పలేకుండ ఉన్నారు. ఇప్పుడున్న సమాచారముప్రకారము విశాఖపట్టణం, శ్రీకాకుళంలోకొన్నిఎస్టేట్సు, ఏజన్సీప్రాంతంలో ఉన్నవి. బొబ్బిలి ఎస్టేటుతప్ప మిగతావి సర్వే సెటిల్‌మెంట్ అయి రైత్వారీ డిమాండ్సు తయారుచేయుటపూర్తి అయినది. రైత్వారీ డిమాండ్ నోటిఫైచేసిన వెంటనే సంవత్సరంలోపున ఫైనల్ కాంపెన్‌సేషన్ డిపాజిట్ చేయవలసిన అవసరం ఉన్నది. ఆ ప్రొవిజన్‌ను ఏమైనా సవరణ చేయడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడలేదు. రైత్వారీ డిమాండ్ నోటిఫైఅయి దాదాపు ఒక సంవత్సరం లోపల final compensation డిపాజిట్ చేసేసందర్భంలో ఈ లోగా interim payments చేయాలని, అది బాండ్సు రూపములో యిస్తామని చెబుతూ యీ రకంగా ఈ బిల్లును ఎందుకు తెచ్చారో నాకు బోధపడుటలేదు. ఇది అగమ్యగోచరంగా ఉన్నది. అందువల్ల సభ్యులకు సమాచారము యివ్వవలెనని సుందరయ్యగారుకూడ కోరినారు. 1 లక్షరూపాయలు పైబడ్డవారికి 12½ times నష్టపరిహారం వస్తుంది. ఒక లక్ష రూపాయలు basic annual sum ఉన్నప్పుడు 12½ రెట్లు—6 లక్షల రూపాయలపై చిలుకు యిదివరకే పెద్ద జమీందార్లకు ముట్టజెప్పారు. 50% of the basic annual sum is being given away as charity. 1948, 1949, 1950 వచ్చేటప్పటికి అప్పు

ఇవ్వండి" అని కోరే జమీందార్లు ఉంటారని నేను అనుకోవటంలేదు. ఫైనల్ కాంపెన్‌సేషన్ గురించి యీ బిల్లులో ఒక ప్రొవిజన్ ఉన్నది. Even in the form of bonds or in cash or in both అని ఉన్నది. ఫైనల్ కాంపెన్‌సేషన్ బాండ్స్‌రూపంలో పేచేయటానికి యీ బిల్లులో ప్రొవిజన్ పెట్టలేదు ఫైనల్ కాంపెన్‌సేషన్ బాండ్స్ రూపంలో పే చేయటానికి యీ ప్రభుత్వం ఆలోచించటం లేదు ఫైనల్ కాంపెన్‌సేషన్ యిన్ని సంవత్సరాలకు బాండ్స్‌రూపంలో ఇవ్వాలని అన్నది స్పెసిఫిక్‌గా బిల్లులో చెప్పటం జరగలేదు. ఈ బిల్లు చాలా లోపభూయిష్టంగా ఉన్నది. ఎప్పుడో 1949లోనో, 1950లోనో ఆలోచించవలసిన ఆలోచనలను, 1960వ సంవత్సరంలో ఆలోచిస్తూ, యీ బిల్లును తయారుచేసి మనముందు పెట్టటము చాలా ఆశ్చర్యకరమైన విషయము. దీనికి సంబంధించిన వివరాలన్నీ మాముందు పెట్టవలసి ఉన్నది దీనికి సంబంధించిన ఫేక్ట్స్ అండ్ ఫిగర్స్‌ను మా ముందు పెట్టాలి ఆ వివరాలేవీ మాముందులేకుండా, యీ బిల్లును చర్చించమంటే మన శాసనసభయొక్క టైమ్‌ను వృధాపుచ్చడంతప్ప వేరొకటికాదు. ముందుగా, యీ బిల్లుకు సంబంధించిన వివరాలన్నీ మాఎదుట పెట్టండి. కాంపెన్‌సేషన్ అంతా బాండ్స్ రూపంలో ఇవ్వటముమంచిపద్ధతి అని మా అభిప్రాయము. కాని, కాంపెన్‌సేషన్ అంతా బాండ్స్ రూపంలో ఇవ్వటానికి ప్రభుత్వం తయారుగాలేదు. ఇంటెరమ్ పేమెంట్ మాత్రమే బాండ్స్‌రూపంలో ఇవ్వటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది. ఆ విధంగా యీ బిల్లులో పొందుపరచటం జరిగింది. ఇందులో ఇంకో క్లాజుకూడ ఉన్నది. అందులో "As water rate which the landholders were deriving by Theerva Jasti and Fasli Jasti prior to the notified date in their estates would not form a component part of the settlement dry rate introduced under Section 22, the water rate cannot be taken into account for calculation of the basic annual sum under clauses (i) and (ii) of Section 27 or under clauses (i) and (ii) of Section 31 of the Abolition Act. As, however, such water rate formed part of the miscellaneous revenue derived by the landholders from the estate concerned prior to notified date within the meaning of Sections 27 (iv) and 31 (iv) of the Abolition Act, the Government consider it equitable to take account such water rate for the computation of the basic annual sum and compensation payable to the landholders." అని ఉన్నది. ఒరిజినల్‌గా యీ బిల్లును డ్రాఫ్ట్‌చేసినప్పుడు, వాటర్ రేట్‌ను దీనిలో కలుపకూడదనే సూత్రాన్ని అంగీకరించాము. కాని యీనాడు, ఫైనల్ కాంపెన్‌సేషన్ పెటిల్

చేయబోయే సందర్భములో, దీనిని తిరిగి ఎందుకు తీసుకువచ్చి పెట్టాల్సివచ్చిందో నాకు అర్ధంకాకుండా ఉన్నది. దీని అవసరం ఏమి వచ్చింది? చాలా ఎస్టేట్స్‌లో చెరువులపై జమిందార్లకు హక్కులేదు జమిందార్లుకేవలం టాక్స్ గేదరర్స్ మాత్రమే. వారు టాక్స్‌కలెక్టర్స్ మాత్రమే. అంతేతప్ప, చెరువులపై వారికి హక్కులేదు అనేసూత్రాన్ని మనం అంగీకరించి. ఆసూత్రం ఆధారంగా ఎస్టేట్స్ ఎబాలిషన్ యాక్టుఫ్రేమ్ చేయబడింది. ఈనాడు చెరువులమీద, వాటర్ సోర్సెస్‌మీద జమిందార్లకు హక్కు ఉన్నదని చెప్పటము, మనము అంగీకరించిన మూల సిద్ధాంతానికే వ్యతిరేకమని చెబుతున్నాను. ఏ మూలసిద్ధాంతంమీదనైతే, ఎబాలిషన్‌యాక్టు తయారుచేయబడిందో, ఆ మూలసిద్ధాంతాన్ని ఇప్పుడు నిరాకరించి, జమిందార్లకు అదనంగా కాంపెన్‌సేషన్ ఇస్తామని చెప్పటం సరియైనదికాదు. అసలు— పూర్వము యీ ఒరిజనల్‌యాక్టు డ్రాఫ్ట్‌చేసేటప్పుడు ఖచ్చితంగా యీ వాటర్‌రేట్‌ను మినహాయించాలని వ్రాయవలసిఉన్నది. కాని ఆనాడు అట్లావ్రాయకుండా పొరపాటు చేయటం జరిగింది. ఆ పొరపాటును యీనాడు సర్దుబాటుచేయటానికి బదులు, వారికి కాంపెన్‌సేషన్ అదనంగా ఇవ్వటానికి మార్గాలుచూపటం సరైనదికాదు. ఈవిధంగా ఎన్ని ఎస్టేట్స్‌లో ఉన్నది? దీనివల్ల ఎంత ఏకరేజి రాబోతున్నది? ఈ వాటర్ రేట్ ద్వారా ఎంత కాంపెన్‌సేషన్ పెరగబోతున్నది? ఇట్లాంటివి ఎన్ని ఎస్టేట్స్ ఉన్నవి? —ఈ వివరాలన్నీ ప్రభుత్వము మనముందు పెట్టిన తర్వాత, యీ బిల్లును చర్చిస్తే బాగుంటుంది. అంతేగాని, ఆ వివరాలేవీ లేకుండా యీ బిల్లును చర్చించమనటం సరైనది కాదు. కాంపెన్‌సేషన్ పూర్తిగా బాండ్స్ రూపంలో పే చేయటానికి ఎవరికీ అభ్యంతరంలేదు. కాబట్టి పూర్తి కాంపెన్‌సేషన్ బాండ్స్ రూపంలో పే చేద్దాము. పది సంవత్సరాలకు కానీండి, 20 సంవత్సరాలకు కానీండి. డబ్బుతీసుకునేరీతిగా బాండ్స్ రూపంలో పే చేద్దాము. ఇప్పుడే, యీకాంపెన్‌సేషన్ ఇవ్వకపోతే, తిండిలేకుండా అల్లాడే జమిందార్లులేరు. ఎవరో కొంతమంది పిటీషన్స్ పెట్టుకొన్నారనే కారణంతో, యీరకమైన బిల్లుతీసుకురావటం సవ్యంగాలేదని నేను అభిప్రాయపడుతున్నాను. మంత్రిగారు మాకు కావలసిన సమాచారమును ఇప్పించే రీతిగా అధ్యక్షులవారు ఉత్తరువు జారీచేయాలని కోరుతున్నాను.

*శ్రీ ఎన్. వెంకయ్య (అద్దంకి) : అధ్యక్షా, ఇందులో కొన్ని సెక్షన్స్ ఇనాములకు సంబంధించినవి ఉన్నవి. ఇనాముల విషయములో, ఏవి ఎస్టేట్స్ అవునో, ఏవికావో స్పష్టంగా తెలుపబడలేదు. అదంతా వివాదాస్పదంగా ఉన్నది. ఇప్పుడు తీసుకువచ్చిన సవరణలు కొంతవరకు తృప్తికరమైనవే. అయినప్పటికీ, రెవిన్యూ డిపార్టుమెంటు వారికి అనుసరించి, ఏవి ఇనాము గ్రామాలుగా నిర్ణయించ

బడినవో, వాటిని ఒక జాబితాగా ప్రకటించి, ఆ గ్రామాలకు సంబంధించిన పూర్తి వివరాలనుకూడా పొందుపరుస్తే, అది సమగ్రము అవుతుంది. ఆవిధంగాచేయక పోవుటవలన ఎన్నో వివాదాలు ఏర్పడుతున్నవి. ఈ వివాదాలు ఎన్నో రకాలుగా ఉన్నవి. ప్రభుత్వము ఆవిధంగా అన్ని వివరాలను పొందుపరుస్తూ, ఇనాముగ్రామాలుగా నిర్ణయించబడిన గ్రామాలజాబితాను ప్రకటించినట్లయితే యీ వివాదాలు లేకుండా పోయేవి ఆవిధంగా ప్రకటించనంతవరకు, తగాదాలు ఏర్పడటము, రైతులు కోర్టులకు వెళ్లటము ఉంటూనే ఉంటుంది మళ్లీప్రభుత్వము సవరణలు తీసుకరావలసిన అవసరము వస్తూనేఉంటుంది అందువల్ల సమగ్రమైన విధానము యీ విషయములో అవలంబించటము అవసరమని మనవిచేస్తున్నాను. జమిందారీ ఏరియాలోని చెరువులక్రింద ఆయకట్టు ఎంతో నిర్ణయించబడలేదు. ఆ చెరువులలో వందఎకరాలకు సరిపోయేనీరు ఉన్నప్పటికి ఆ చెరువులక్రింద రెండొందలు, మూడొందలు ఎకరాలు సాగుచేసుకోబడటము జరుగుతూవచ్చింది. మొత్తము ఆ భూమిపై శిస్తు తీసుకోటానికి తయారుగా ఉండేవారు. ఆ చెరువులక్రింద ఇంత కంటె అదనంగా సాగుచేయకూడదు అని ఆయకట్టు నిర్ణయించి చెప్పటం జరగలేదు. జమిందార్లు రైతులు సాగుచేస్తున్న భూములన్నీ మాగాణిగా మార్చారు. కొన్ని మెట్ట క్రింద అలాగే ఉంటూవచ్చాయి. ప్రతి చెరువుకు ఆయకట్టును నిర్ణయంచేయండి. ఆ చెరువులను అభివృద్ధిచేసినపుడు, లేదా, మరమ్మతులు చేసినపుడు, ఆ చెరువులలోని నీరు పాత ఆయకట్టులకు సరిపోతుందా, లేదా,అనే విషయం పరిశీలించండి. ఆ చెరువుక్రింద ఇప్పుడు ఉన్న ఆయకట్టుకు ఆ నీరు సరిపోతుందా, చాలదా, ఆ చెరువును అభివృద్ధిచేసినప్పటికీ, అందులోని నీరు ఆ ఆయకట్టు అంతకు సరిపోతున్నదా ? లేక చాలకుండా ఉన్నదా ?— అనే విషయాలన్నీ విచారణ చేయాలి. ప్రతి చెరువు క్రింద ఆయకట్టును నిర్ణయంచేయకండి మెట్టభూములను మాగాణి భూములుగా పరిగణించి, మాగాణి శిస్తువిధించటంగాని, అభివృద్ధిచేశామనే పేరిట అదనంగా పన్ను వసూలు చేయటము ప్రారంభిస్తే రైతులు చాలా నష్టపడతారు. ఇప్పటికి అనేక సంవత్సరాలనుంచి విపరీత పరిస్థితులకులోనై చెరువులోని నీరు చాలక ఆయకట్లు హెచ్చైపంటనష్టపడుతూ అనేక విధాల బాధపడుతూ రైతులు మాగాణిశిస్తు చెల్లిస్తున్నారు. ఆయకట్టునిర్ణయించేంతవరకు నిలిపిఉంచడం చాలా అవసరం, లేకపోతే నీరు అందకుండానే నిర్ణయింపబడిన మాగాణి అలాగేఉండి, అదనంపేరిట కొంత చేర్పబడినట్లయితే రైతులు విపరీతంగా నష్టపడే అవకాశాలు ఉంటాయి. అందువల్ల ప్రతి ఒక్క చెరువుకు కూడ ఆయకట్టు నిర్ణయించి, ఆనీరు సరిపడునో, లేదో చూచుకుని అదనంగానీరు ఉండి అదనంగా ఆయకట్టు పెంచుకోవడం జరిగితే అప్పుడు గవర్నమెంటు పన్నువసూలు చేసేవిషయం ఆలోచించవచ్చు. ఇప్పుడు ఈ సవరణలు

ఏమీ చేయడంమంచిదికాదు. వెంటనే మాగాణి ఆయకట్టు ప్రతి ఒక్క చెరువు క్రింద ఎంతెంత సాగుకావడానికి అవకాశం ఉన్నది, పంటనష్ట పడకుండా నీరు ఎంతవరకు సరఫరా అవుతుందో విచారణచేసి, నిర్ణయంచేయడం చాల అవసరం. ఆనిర్ణయం జరగకముందే అదనపు పన్నులు అభివృద్ధిపేరిట విధించినా, లేక మెట్టకూడ మాగాణిగా సాగు అవుతుంది అని మాగాణి పన్నువిధించినా, అదిరైతులకు విపరీతమైన నష్టాన్ని కలిగిస్తుంది. ఏవిధానం లేకుండా – అక్రమధోరణిలో జమిందారీ పీరియాలో ఆయకట్టు నిర్ణయం లేకుండా - మాగాణి శిస్తు వసూలు చేయబడుతున్నది. దీనివల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి. బాగా ఆలోచించి ఆయకట్టు నిర్ణయం చేసినతరువాతనే- సవరణలు తీసుకురావాలి. లేకపోతే అది దోపిడి అనిపించుకుంటుంది గాని పన్ను అనిపించుకోదు అని మనవిచేస్తూ సమగ్రంగా ప్రభుత్వం ఆలోచించి సవరణలను తీసుకురావలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి):— అధ్యక్షా, ఇది గత Session లో Business Advisory Committee meeting లో రాకుండానే agenda లోకి వచ్చింది. అప్పుడు తమద్వారా మేము కోరాము. ఈ చట్టంలో పరస్పర వైరుధ్యంతో కూడిన సెక్షన్స్ ఉన్నాయికాబట్టి దీనిని withdraw చేసుకోమని అడిగాము. Withdraw చేసుకోకుండా వాయిదా వేశారు. ఈ బిల్లును మేము ఎన్నిసార్లు Original Act పెట్టుకొని పరిశీలించినా, చదివే కొలది చాల గందరగోళంగా ఉన్నది. చాల విషయాలకు సంబంధించిన సమాచారము తెలియకుండా ఇప్పుడీ బిల్లును pass చేసినట్లయితే Veto చేయాల్సిన పరిస్థితి వస్తుందని తమకు నేను మనవిచేస్తున్నాను. జమీందారులకు compensation కట్టే విషయంలో కూడ మరల wet assessment వేసి, తీరువా జాస్తి, ఫసలీజాస్తి క్రింద తీసుకు రావాలి అన్నారు. నిజంగా మరల revision చేసినట్లయితే compensation చాల పెరుగుతుంది. దానివల్ల మనకు చాల నష్టం వస్తుంది. Section 3 (B) క్రింద ఇరిగేషన్ చెరువులు, కుంటలు, పోరంబోకులు, వాగులు అన్నీకూడ Miscellaneous revenue క్రింద వస్తవి. Miscellaneous revenue అంతాకూడ basic minimum commute చేయడానికి 1/3rd తీసుకుంటాము అని చెప్పినప్పుడు మరల wet assessment తీసుకు రావలసిన అవసరం ఏమిటో అర్థం కావడంలేదు. "As however such water rates formed part of the miscellaneous revenue derived by the landholder from the estates concerned prior to the notified date......" అని objects and reasons లో చెప్పడంవల్ల మరొక amendment తీసుకు

వచ్చి రెండుమార్లు పన్నువేసే ప్రమాదం ఉన్నదనే సందేహం మాకు కలుగుతున్నది. అది ఒక ముఖ్యమైన సంగతి. Section 22 ప్రకారం notify చేసేలోపల ప్రభుత్వంవారు ఎక్కడైన ప్రాజెక్టు నిర్మించినట్లయితే water cess వసూలు చేయడానికి వీలులేదు. ఇప్పుడే మేము వసూలు చేసుకోవాలి అని అడుగుతున్నారు. Estates అనేకం notify చేసి 9,10 సంవత్సరాలు అయింది. ఈ 9,10 సంవత్సరాలలో అనేక ప్రాంతాలలో ప్రభుత్వంవారు చెరువులు నిర్మించారు. వాటిక్రింద వసూలు చేస్తున్నారా? చేస్తే ఏరకంగా చేస్తున్నారు. ఇప్పుడు పెట్టినటువంటి సవరణ యొక్క ప్రాముఖ్యత ఏమిటి? Rent Reduction Act ప్రకారం Settlement rates తక్కువ వున్నవా, ఎక్కువ ఉన్నవా? మా అనుభవంలో నెల్లూరు జిల్లాలో Rent Reduction Act ప్రకారం Settlement operations అయిన తరువాత వచ్చిన rates అన్ని ప్రాంతాలలో సగభాగంకంటె తక్కువగానే ఉన్నవి. ఆ విషయంకూడ తేలవలసి ఉన్నది. అదేరకంగా compensation యిచ్చే విషయంలో కూడ basic compensation, interim compensation, bonds యివన్నీ కలిపి చేసినట్లయితే ఒకదానికి ఒకటి పొందిక కుదరడంలేదు. ఇవ్వమంటే నష్టం వస్తుందా, యివ్వవద్దంటే నష్టం వస్తుందా అనే సమస్య వస్తున్నది. కనుక ఈ వివిధ విషయాలకు సంబంధించిన సమాచారం మాకు అందించినట్లయితే బాగుంటుంది. ఇప్పుడు Select Committee stage కూడ దాటిపోయింది కనుక మంత్రిగారు ఆ అధికారులను పిలిపించి, ప్రతి పక్షాన్ని పిలిపించి మాట్లాడినట్లయితే అవన్నీ clarify అవుతాయి. Clarify అయిపోయిన తరువాత వెంటనే ఈ బిల్లును pass చేసుకోడానికి అవకాశం ఉంటుంది. దీనిని ఆపాలని మా ఉద్దేశ్యము కాదు. ఇందులో అనేకమైన serious points raise చేయబడ్డాయి. ఈ విషయంగురించి prinicipal Act లో లేదు. ఆ సమాచారం మాదగ్గర లేదు. ప్రభుత్వోద్యోగస్థులను అడిగితే 'యివ్వకూడదు; non-officials కు యివ్వడం సాధ్యంకాదు' అంటారు. అందువల్ల యిలాంటి పరిస్థితిలో అలాంటి సమావేశం ఒకదానిని రేపో, ఎల్లుండో ఏర్పాటుచేసి ఆఖరురోజున ఈ బిల్లు తెచ్చినట్లయితే సులభంగా ఎలాంటి amendments అవసరం లేకుండా pass చేయడానికి వీలు అవుతుంది. తమరుకూడ ప్రభుత్వానికి సలహాయిచ్చి ఆరకంగా ఈ బిల్లును pass చేయించడానికి తోడ్పడాలని ప్రార్థిస్తూ నేను విరమించుకుంటున్నాను.

*శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం):— అధ్యక్షా, ఈ amendment ద్వారా ప్రభుత్వం కొత్తగా చెరువులు త్రవ్విస్తే వాటి ఆయకట్టుమీద అదనపు పన్ను విధించే అధికారంకూడ యివ్వమంటున్నారు. కొత్తగా వీటి వసరుల

కలుగజేసినచోట పన్నులు విధించే విషయమును విచారణ చేయుటకు అనంతరామన్ కమిటీని వేశారు. వారు విచారణచేసి ప్రభుత్వానికి నివేదిక యిచ్చారు త్వరలోనే వాటిమీద నిర్ణయాలు తీసుకుంటాము అని చెప్పారు. ఆ నివేదికలో నీటి వనరులపై వేసే పన్ను చాల అశాస్త్రీయంగా ఉన్నదని, సంవత్సరానికి మూడు, నాలుగు నెలలు అయినా చెరువులకు గ్యారంటీగా నీళ్ళు వచ్చే అవకాశం లేనిచోట్ల, పూర్తిగా పంటలు పోయి సంవత్సరం మార్చి సంవత్సరం ప్రభుత్వం శిస్తు రెమిషన్ యివ్వాల్సినటువంటి చెరువుల క్రింద భూములపైన ప్రభుత్వం చాల హెచ్చుగా నీటిపన్ను విధించింది. ఆ పద్ధతి తీసివేయాలని సూచించారు. అనంతరామన్ కమిటీ సూచించిన ప్రకారం గ్యారంటీగా ఎన్ని నెలలు నీళ్ళు యివ్వగలిగిన facility ఉన్నదో పరిశీలించి దానినిబట్టి నిర్ణయించాలనే విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉండేటప్పుడుకూడ ఈ amendment ద్వారా పన్నులు హెచ్చుచేయడానికి అధికారం తీసుకుంటున్నారు. Report వచ్చి యింతకాలం అయినా యింకా ఆలస్యం చేయడం సరైన పద్ధతి కాదు. Estate గ్రామంలో చెరువులు చాల రోజులనుంచి repairs లేక చాల కతువుప్రాంతాలుగా ఉంది, దైతాంగం ఎంతో చితికి పోయినటువంటి ప్రదేశాలు యివి. వీటి విషయంలోకూడ మార్పులు తీసుకు వచ్చేటప్పుడు ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకు దీనికి తగినటువంటి సమాచారం అందివ్వాలి. ఇదివరకుకూడ చాల మార్లు బిల్లుల విషయం చర్చించినప్పుడుకూడ ఈ విషయం వచ్చినది. ఒక బిల్లు ప్రభుత్వం తీసుకువచ్చేటప్పుడు దానికి తగిన సమాచారం సభ్యులకు అందివ్వాలని compensation విషయంలో ఎటువంటి సమాచారం యివ్వకుండా ప్రభుత్వం ఈ బిల్లు తీసుకువచ్చింది. అందువలన ఈ రోజుకు వాయిదావేసి అయినా తగిన సమాచారం సభ్యులకు అందజేసి తరువాత చర్చించడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, క్రిందటి తడవ ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డిగారు ఈ బిల్లు మీద చర్చ జరిగిన తరువాత second reading వరకు ఆపుదాము అని చెప్పి ఆపారు. ఇది సరాసరిగా నడవడం కష్టం అవుతుంది అనే అభిప్రాయం మనం చెప్పడంవల్ల దానికి ఆలోచించడానికి time తీసుకుందామనే ఉద్దేశ్యంతో వారు ఆపారు. దీనిలో మొదటి క్లాజులో 2,3 విధానాల మీద చర్చ వచ్చింది.

1936 లోను యినాము-లోక్సల్ దాకా యినాము [illegible] మార్పులు చేస్తూ మరల 1957లో చేసిన ఆక్టు వలన [illegible] వెళ్ళడమా, లేదా అనే [illegible]

ఉత్పన్నమైనది. అయితే దాని యొక్క అబ్జెక్ట్సు అండ్ రీజన్స్‌లో యీ విధంగా వున్నది. "In view of the findings, a fresh enquiry will virtually be a duplication of the process involving avoidable waste of time and labour". కాని, యీ మాటకు మాత్రము నేను వ్యతిరేకించక తప్పదు. ఎందుకంటే, అప్పటి దృక్పధమునకు ఎంతో తేడా వున్నది. ఈ ఆక్టు 1935 పోస్టు యీనామ్సును దృష్టిలోకి తీసుకొనకుండ, 1948లో వచ్చిన ఆక్టు ప్రకారముగా విచారణ జరిగింది. అది మనస్సులో వుంచుకుని ఆ ట్రిబ్యునల్ ఒక నిర్ణయము యిచ్చినది. ఆ నిర్ణయములో పోస్టు యీనామ్సు దీనిలోనికి రావనే వారు చెప్పారు; 1936లో బొబ్బిలి రాజా ఎన్నికలకు ఉపయోగించుకొనుటకు యీ విధముగా చేశాడని ప్రచారం జరిగింది. దానికి ఫలితంగా వచ్చిన ఆక్టు యొక్క ప్రయోజనం చాలా మంది రైతులకు నష్టము కలగడం. అయితే, అప్పుడు వచ్చిన జడ్జిమెంట్సు అన్నీ పరిశీలిస్తే యీ బేసిస్ మీద తయారు చేసినదనేదానిలో అనుమానం లేదు. ఇది ఆ నాడు జాతీయోద్యమమును వ్యతిరేకించవలయునను దృక్పధముతో జరిగినదే తప్ప మరొకటికాదు. దానికోసం 1957వ సంవత్సరములో పెద్ద వివాదము అయిన తరువాత—Sec. 3 (ii) (d) ప్రత్యేకంగా ఎక్సెంప్షన్స్ యిచ్చి మార్పులు చేసి, ఒక బిల్లు తీసుకొని వచ్చారు. ఇప్పుడు తిరిగి ట్రిబ్యునల్‌కు వెళ్ళవలయునా, అక్కరలేదా అనే సమస్య మీద 2,3,12 క్లాజులు ఒకసారి జరిగివున్నట్లయితే ట్రిబ్యునల్‌కు వెళ్ళడం అనవసరం అని చెబుతున్నవి. కనుక ట్రిబ్యునల్‌కు పోవడం అనే ప్రశ్న యీ కొత్తగా వచ్చిన సెట్ అప్‌లో ఏవి మార్పులు వచ్చినవో అందుకు అనుగుణముగా సౌకర్యములు యివ్వవలసిన అవసరమున్నది. తరువాత, రెండవ క్లాజులోని మూడవ సెక్షను—'బి'లో తెలిపిన విషయము బాగుగనే యున్నది. అయితే objects and reasons లో మూడు నెలలు అని తెలిపారు. సెక్షనులో రెండు నెలలు అని తెలిపారు. ఆ తేడా ఎందువలన వచ్చినదో నాకు అర్థంకాలేదు. ప్రధానంగా మొదటి రెండు క్లాజులు తిరిగి కోర్టుకు వెళ్ళనవసరం లేదని చెబుతున్నవి. అయితే వుప విభాగం—'బి'లో ఆ సౌకర్యం తీసివేయడం జరుగుతున్నది. ఒక వైపున యీ spirit ను ప్రభుత్వం ఒప్పుకుంటున్నప్పుడు మరొక వైపున అందుకు వ్యతిరేకముగా వ్యవహరిస్తున్నది. ఇలాంటి, మనం ఒప్పుకున్న విషయాలలో కూడా ఎందుకు పొరబాట్లు జరుగుతున్నవో నాకు అర్థం కావడంలేదు.

క్లాజు—4 గురించి శ్రీ వెంకయ్యగారు వివరంగా చెప్పారు. ఎస్టేట్సులోయ్యండు ఆక్టు అబాలిష్ చేస్తూ, ఆ రోజున రైతాంగానికి ఉత్సాహవంతమైన ఒక విషయము తెలిపారు. ఇంతవరకు ఏదైతే చేస్తున్నారో అవి తప్ప యింకేమీ కొత్తగా వస్తున్నట్లు

వసూలు చేయమని చెప్పారు. అయితే అందుకు యీ రోజున యింకొక వాదన చెప్పవచ్చు. "ఆ రోజున పోలీసు రాజ్యంలోనే వున్నాము : యీ రోజున మనం welfare state కు వెడుతున్నాము. అందుకు ఎంతో డబ్బు కావలసివస్తుంది; అందుచేత ప్రయోజనం పొందిన వారిమీద పన్ను వేయడంలో అన్యాయంలేదు గదా?" అని చెప్పవచ్చు నిజమే ప్రయోజనం పొందిన వారిమీద వేయవచ్చుననే విషయము అంగీకరించవలసినదే. అయితే, అది ఆచరణలోకి వచ్చేప్పటికి రేపటి సాయత్రం నుండే ఆ విధంగా వసూలు చేస్తాం అనే అర్థం వస్తుంది. అంతేగాక, యిందుకు సంబంధించి యిదివరకటి నుండి మరొక అనామలీవుంది.

గత సమావేశంలో, మనమిక్కడ శాసనం చేసీ చేయకముందే నా నియోజక వర్గ ప్రాంతములో ఒక పెద్ద తగాదా జరిగినది. Rent Reduction Act క్రింద కొంత మంది రైతులు సాగుచేసుకుంటున్న భూములున్నాయి. వారిని 'మీరు Rent Reduction Act క్రింద చేసుకుంటున్నారో, మరొక దాని క్రింద చేసుకుంటున్నారో మాకు తెలియదు; ముందు పొలం ఖాళీచేయండి' అంటున్నారు. ఖాళీచేస్తే ఆ మర్నాడు వచ్చే సర్వే సెటిల్మెంటువారు "మీరు యివ్వాళ possession కలిగివున్నారా: లేదా?" అని అడుగుతారు. 'లేదు' అని వారు చెబుతారు. 'అయితే నీకు దీనికి సంబంధంలేదుపొండి' అంటారు. కనుక ఏ కారణంచేత occupancy right పోయినా రైతులకు నష్టం కలుగుతుంది. అసలు యీ occupancy right నిర్ణయించే విధానము గూడా తెలుసుకోవాలి. ఎస్టేట్సు ల్యాండు ఆక్టు ప్రకారంగా taken-over అయిన తరువాత అప్పుడు సర్వే సెటిల్మెంటువారు వచ్చి యీ పొలం వలానా వారిది: ఇది పోరంబోకు; ఇది బంజరు; అని declare, చేయడం జరుగుతుంది. అదే విధముగా, ఆ పొలాలకు సంబంధించిన చెరువులున్నాయి. వాటిని బాగుచేస్తుంటారు. అతనికి పొలం మీద పూర్తి హక్కు రానిదే 'నీ మీద పన్ను వేస్తున్నాం' అంటారు. ఆ సమయంలో పన్ను చెల్లించను అనే దైర్యం అతనికి వుండదు. పన్ను చెల్లించకపోతే పొలం పోతుంది కనుక పన్ను అయినా కట్టుకుంటాము అనుకుంటాడు. పన్ను చెల్లించకపోతే 'నీవు పన్ను చెల్లించలేదు గనుక పొలం ఖాళీచేయి' అని ప్రభుత్వం అంటుంది. ఏ కారణంచేత అతని occupancy right పోయినా ఆ పొలం యింక అతనికి దక్కదు. అది నిజం. కనుక రైతుల [illegible] నుండి కాపాడవలసిన అవసరమున్నది. సర్వే సెటిల్మెంటువారు వెళ్ళి 'ఆ పొలము [illegible]' అని declare చేయకముందే అతని వద్దకు వెళ్ళి [illegible]

ఇక డబ్బు యిచ్చే విషయంవున్నది. Financial statement యివ్వవలసిన అవసరమున్నది; ఇచ్చారు. ఆ financial statement లో ప్రభుత్వమే ఏమీ చెప్పలేని స్థితిలో వున్నదంటే ఆశ్చర్యముగా నున్నది.

"Clause (3) of new Section 54-AA, inserted by Clause 11 of the Bill also provides that the aggregate of the amounts payable in bonds to all the persons referred to above shall not exceed a sum of Rs. 1 crore, and if such aggregate exceeds Rs. 1 crore, a proportionate reduction shall be made in the amount payable to each such estate so that the aggregate of the amounts payable in respect of such estates may be limited to the said sum of Rs. one crore." అంటే వాళ్ళకు ఇచ్చే రూపమేదో చెబుతున్నామే గాని ఎవరికి ఎంత ఇవ్వాలో యింకా తేల్చుకోలేదు. ఇందుకుగాను Appropriation accounts లో నుండి కోటి రూపాయలు ఖర్చు పెడతాం అంటున్నారు. కాని, ఆ కోటి రూపాయలలో ఎవరికి ఎంత ఇవ్వాలో చెప్పలేక పోతున్నారు. ప్రభుత్వానికే ఖచ్చితమైన అభిప్రాయం లేకుండా ఇవ్వాళ యీ బిల్లు తీసుకొచ్చి అసంపూర్తిగా వున్న యీ బిల్లును ఆమోదించ మనడం న్యాయంకాదు. దీనివలన ప్రభుత్వానికే ఎంత లాభం కలుగుతుందో, ప్రజలకు ఎంత నష్టం కలుగుతుందో తెలియదు. ఆఖరులో—

"It is not possible to anticipate as to how many land-holders in the several estates will actually prefer to receive the payment of the balance of the total compensation in the shape bonds foregoing their annual interim-payments and apply to the Tribunal for the issue of bonds within a period of three months from the date of the enactment of the Bill. As it is however proposed to put a ceiling of rupees one crore for all such payments, it is expected that the expenditure from the consolidated fund of the State may not exceed rupees one crore." అని వుంది. Appropriation accounts లో నుండి కోటి రూపాయిలు ఖర్చుచేస్తాం అని ఉత్సాహంగా చెబుతున్నారేగాని, ఎవరెవరికి ఎంతెంత యిస్తారనే సమాచారం మాత్రం అందజేయలేక పోతున్నారు. దీనివలన ఒక విపరీత పరిస్థితి ఏర్పడే అవకాశమున్నది. ముందు వచ్చినవారు, పెద్ద ఎస్టేటుదార్లు, మొదటనే మొత్తాలు పుచ్చేసుకుంటారు. చివరకు చిన్నవారికి మిగలకుండాపోయే అవకాశం వుంది. ప్రభుత్వం

ఉద్దేశం మంచిదే, బాండ్సు యిస్తాము అంటున్నారు. కాని ఎవరికి ఎంతెంత అనే లెక్కలేక పోయినట్లయితే నోరుగలవాడు ఎత్తుకుపోవడం, నోరులేనివాడు నష్టపడడం జరుగుతుంది. అప్పుడు కోటి రూపాయిలు అయిపోయిననాడు—ప్రభుత్వం మరల విధిగా "కోటి రూపాయిలు అయిపోయినవికనుక మరికొంత మొత్తం appropriation account's నుండి యివ్వండి' అని అడిగే పరిస్థితి ఏర్పడుతుంది. అసలు యీ ఎస్టేట్సుల్యాండు ఆక్టులో అనేకమైన తగాదాలు ఏర్పడుతున్నవి. ఇదొక అక్షయ సంసారంక్రింద వుంది. జైలులో చెబుతుండేవారు; ఆ సమయములో జైలులోకి వచ్చేవాళ్ళు వస్తూ వుండేవారు, విడుదలఅయినవారు పోతుండేవారు. అదో అక్షయసంసారంలా వుండేది. అలాగే ఈ ఆక్టుకు వచ్చే amendments చూస్తుంటే అక్షయ సంసారం గుర్తుకు వస్తున్నది. రోజుకో ఆక్టు వస్తుంది; సవరణ వస్తుంది. సీరియస్‌గా ఆలోచించడంలేదు. తాత్కాలికంగా, కొంప మునిగిపోతుందని బిల్లు ప్రవేశపెట్టడం, ఆపదలోవుందని ఆపద మొక్కులక్రింద ఒప్పుకొనడం జరుగుతుంది. ఆ ఆపదమొక్కులకు హైకోర్టులోనో, మరొకచోటో అభ్యంతరం రావడం, తత్ఫలితంగా రైతులకు ప్రయోజనం లేకపోవడం జరుగుతున్నది. అందువలన ప్రభుత్వంయొక్క అభిప్రాయం బిల్లుయొక్క పదములలో clear గా లేదని తమకు మనవిచేస్తున్నాను. శ్రీ ఎల్లమందారెడ్డిగారు చెప్పారు. మనమిప్పుడు కొంతదూరం నడిచాము. కావలయునంటే, ఒకచోట కూర్చుని వాటిలో ఏమైనా మార్పులు చేయడానికి వీలువుంటుందేమో ఆలోచించడానికి అవకాశం యిచ్చినట్లయితే, exchange of views వలన కొంత ప్రయోజనం చేకూరడానికి అవకాశముందని మనవిచేస్తున్నాను. ఈ బిల్లును యివాళ్టికి ఆపివేసి మరొకరోజున తీసుకొనుటకు అభ్యంతరం వుండుటకు వీలులేదని మనవిచేస్తున్నాను.

ఈ బిల్లును as it is గా pass చేసినట్లయితే ఇదివరకు బొబ్బిలిరాజా ఆక్టుప్రకారం రైతాంగమునకు సంబంధించిన నష్టమే యిప్పుడుకూడ వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది, కాబట్టి శివ క్లాజు పనికిరాదు. ఆ తరువాత క్లాజులో పన్నులు ఎక్కువ వేయబోతున్నట్లున్నది. అందువల్ల అదికూడ సరైనదికాదు. బిల్లులో మంచి spirit ఉన్నప్పటికీకూడ రైతాంగమును tight గా బిగించి, కదలకుండా చేసే విధంగా ఉన్నది. అందువల్ల, తగు మార్పులు చేసి మళ్లా ప్రతిపాదించినట్లయితే బాగుంటుంది. ప్రభుత్వంవారు amendments తేవచ్చు. Text అంతా మార్చవలసిన అవసరంలేదు. కాబట్టి తగు మార్పులుచేసిన తరువాతనే ప్రతిపాదిస్తే బాగుంటుందని, ఆ విషయం ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :— దీనిమీద ఉపముఖ్యమంత్రిగారి అభిప్రాయం ఏమిటి?

శ్రీ కె. వి. రంగారెడ్డి :— ఆలోచించవలసిన అవసరంలేదు. కాని సభ్యులందరికీ తృప్తి కలిగించడంకోసం తిరిగి రేపు 4-00 గంటలకు ఆలోచించడానికి నాకు అభ్యంతరం లేదు. ఎల్లుండి దీనిమీద చర్చ చేయవచ్చు.

మిస్టర్ స్పీకర్ :— రేపు ప్రతిపక్ష సభ్యులు, నాయకులు తమ దగ్గరకు వస్తారు. ఆలోచించి తగు విధంగా చేసుకోండి.

ఈ బిల్లును ఎల్లుండికి వాయిదా వేస్తున్నాము. తక్కిన బిల్లులు రేపు తీసుకుందాము. రేపటినుంచి ఫిబ్రవరి నెలాఖరువరకు ఉదయం 9-00 గంటలనుండి 1-30 గంటలవరకున్నూ మార్చి 1వ తేదీనుంచి ఉదయం 8-30 నుంచి 1-00 గంటవరకు లేక 1-30 గంటలవరకున్ను సమావేశములు జరుపుకుందాము.

శ్రీ పి. సుందరయ్య :— రేపటినుంచి ఉదయం 9-00 నుంచి 1-00 వరకే అయితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :— సరే. 9-00 నుంచి 1-00 వరకు అవసరమైతే ఇంకొక అరగంట కూర్చుందాము.

ఈ సభ రేపు ఉదయం 9-00 వరకు వాయిదా వేయడమైనది.

*The House then adjourned till Nine of the Clock on Wednesday the 17th February, 1960.*